ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: పట్టణంలోని ఎస్ఎస్ నగర్‌లో ఉన్న తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా హారజయ్యారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. క్రిస్మస్ కేకును కట్ చేశారు. వారు మాట్లాడుతూ ఏసు బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, తోటివారిపట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని సూచించారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పలువురు పాస్టర్లు ఏసు క్రీస్తు మహిమలను, గొప్పదనాన్ని, క్రీస్తు బోధనలను వివరించారు. కరీంనగర్‌కు చెందిన పాస్టర్ అగస్టీన్ వాక్య సందేశం అందించారు. యూత్ డైరెక్టర్ డాక్టర్ జి. లీనాగ్రేస్, పాస్టర్ సీహెచ్ ఏసుదాసు, చర్చి ప్రెసిడెంట్ జయపాల్, ఉపాధ్యక్షులు జాన్ వినయ్‌కుమార్, కార్యదర్శి ప్రభుదాస్, కోశాధికారి రమేష్‌బాబు, త్రిపురాంతకం తహసీల్దార్ వి. కిరణ్, తర్లుపాడు ఎంఈఓ సుజాత, కౌన్సిలర్ దారివేముల హర్షిత, యూత్ సభ్యులు వి. శ్యామ్ ప్రకాష్, బూదాల సతీష్, విజయకుమార్, రాజ్‌కమల్, డెన్నీస్, వెంకట్, సురేష్, సౌమ్య, లావణ్య, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: జాలి, దయ, కరుణ, యేసు క్రీస్తు లోకానికి అందించిన సందేశమని, ఇది అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో గల ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ చర్చిలో రెవరెండ్ విజయ భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. 100 మంది పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఉత్తమకుమార్, నయోమీ, ఆదామ్, పిచ్చయ్య, నాగభూషణరావు, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.


కేకు కట్ చేస్తున్న వైద్యాధికారి సునీత

గౌతమీ డిగ్రీ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్

దొనకొండ: స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైద్యాధికారి సునీత హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఏఎన్ఎం కృష్ణవేణి, అధ్యాపకులు ఎఫ్రాయిమ్, దేవదానం, రామయోగి, విద్యార్థులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ

పొదిలి రూరల్: పట్టణంలోని విశ్వనాథపురంలో క్రిస్టియన్ పాస్టర్స్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేపీ రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, గుర్రపుశాల శ్రీనివాసులు, నరసింహారావు, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్కే నూర్జహాన్, మైనార్టీ సెల్ కార్యదర్శి ముల్లా జాకీర్, వై. వెంకటేశ్వరరావు, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ


పొదిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

వై.పాలెం నాయకులకు వైఎస్సార్ సీపీలో కీలక పదవులు

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ కమిటీ విభాగాల్లో యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు కీలక పదవులు వరించాయి. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా పెద్దదోర్నాల మండలానికి చెందిన గుమ్మా ఎల్లేష్, కార్యదర్శులుగా పెద్దారవీడు మండలానికి చెందిన తోకల ఆవులయ్య, పుల్లలచెరువు మండలానికి చెందిన పంది నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలుగా పెద్దారవీడు మండలానికి చెందిన కంచర్ల చిన్న కేసయ్య గౌడ్, త్రిపురాంతకం మండలానికి చెందిన గుమ్మా చిన్న వీరయ్యను నియమించారు. జిల్లా మహిళా విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా ముల్లా రమాదేవి, సెక్రటరీలుగా రమణమ్మ, రోసిమేరి, సహాయ కార్యదర్శులుగా సరళకుమారి, ఆవుల మహాలక్ష్మమ్మను నియమించారు. జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పెద్దదోర్నాల మండలానికి చెందిన డి.రసూల్, కార్యదర్శులుగా పెద్దారవీడు మండలానికి చెందిన షేక్ హసీనా, యర్రగొండపాలెం మండలానికి చెందిన షేక్ కాశింవలి, త్రిపురాంతకం మండలానికి చెందిన షేక్ వలీబాషా, షేక్ వలిలను నియమించారు. జిల్లా పంచాయతీరాజ్ వింగ్ కమిటీ జనరల్ సెక్రటరీగా యర్రగొండపాలెం మండలానికి చెందిన దండా రామకృష్ణారెడ్డి, కార్యదర్శులుగా పుల్లలచెరువు మండలానికి చెందిన మాగులూరి వెంకటేశ్వర్లు, వెంకటకోటయ్య, సహాయ కార్యదర్శులుగా నక్కా రామారావు, కుదుముల కాశయ్యను నియమించారు. జిల్లా పబ్లిసిటీ వింగ్ కమిటీ జనరల్ సెక్రటరీగా యర్రగొండపాలెం మండలానికి చెందిన ఒంగోలు సుబ్బారెడ్డి, కార్యదర్శులుగా పుల్లలచెరువు మండలానికి చెందిన మల్లెల వెంకటరెడ్డి, యర్రగొండపాలెం మండలానికి చెందిన బాలచెన్నయ్య, సహాయ కార్యదర్శులుగా పెద్దారవీడు మండలానికి చెందిన నందిరెడ్డి రఘు, పుల్లలచెరువు మండలానికి చెందిన వై.శ్రీకాంత్‌రెడ్డిలను నియమించారు. జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నీలం దానియేలు, కార్యదర్శులుగా పల్లె జాన్, చేదూరి కన్న ప్రసాదరావు, సహాయ కార్యదర్శులుగా పంది గురవయ్య, జడా చిన్నరామయ్యలను నియమించారు. జిల్లా స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా కర్నాటి వెంకటరెడ్డి, కార్యదర్శులుగా డి.హనుమానాయక్, చిట్యాల రంగారెడ్డి, సహాయ కార్యదర్శులుగా సాయికృష్ణ, రమావత్ లక్ష్మానాయక్‌లను నియమించారు. జిల్లా వాణిజ్య విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా యర్రగొండపాలెం మండలానికి చెందిన ఇమ్మడిశెట్టి సుబ్బారావు, కార్యదర్శులుగా పెద్దదోర్నాల మండలానికి చెందిన బొగ్గరపు రమేష్, యర్రగొండపాలెం మండలానికి చెందిన సూరె ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా త్రిపురాంతకం మండలానికి చెందిన అన్నా సుబ్రహ్మణ్యం, పెద్దారవీడు మండలానికి చెందిన కాసులు రమా ప్రసాద్‌లను నియమించారు. జిల్లా దివ్యాంగుల విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా త్రిపురాంతకం మండలానికి చెందిన పెద్దపోతు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా పెద్దదోర్నాల మండలానికి చెందిన గుంటక శ్రీనివాసరెడ్డి, పుల్లలచెరువు మండలానికి చెందిన కంచర్ల కేశవయ్య, సహాయ కార్యదర్శులుగా యర్రగొండపాలెం మండలానికి చెందిన షేక్ కాశింవలి, పుల్లలచెరువు మండలానికి చెందిన దరశనం చిన్న యోహానులను నియమించారు. జిల్లా యూత్ కమిటీ జనరల్ సెక్రటరీగా యర్రగొండపాలెం మండలానికి చెందిన డీఎస్ శివాచారి, కార్యదర్శులుగా పుల్లలచెరువు మండలానికి చెందిన కాసులనాటి సుందరకుమార్, త్రిపురాంతకం మండలానికి చెందిన బి.సుబ్బారావు, సహాయ కార్యదర్శులుగా పుల్లలచెరువు మండలానికి చెందిన గోగిరెడ్డి సురేంద్రరెడ్డి, లింగాల అచ్యుతరావులను నియమించారు.

క్లుప్తంగా

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి



ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ

పుల్లలచెరువు: గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ దాసు సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాలపై మండల కేంద్రంలో ఓటర్ నమోదుపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ఓటు నమోదు కోసం ఫారం-6 దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా 18 ఏళ్లు నిండి ఉంటే సమీపంలో బీఎల్వోను సంప్రదించాలని తహశీల్దార్ చెప్పారు.

వాణిజ్య విభాగం కార్యదర్శి పెండ్యాలకు సన్మానం


పెండ్యాలను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమితులైన గిద్దలూరుకు చెందిన పెండ్యాల హనుమంత కిరణ్‌ను శనివారం పట్టణంలోని ఆయన నివాస గృహంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి సన్మానం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమించినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు సహకారంతో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోవెల్, వెల్లుపల్లె ఎంపీటీసీ గర్రె శ్రీనాథ్, జేఏసీ కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు మత్తయ్య, స్వామి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు స్వాధీనం


కొండారెడ్డిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరుస్తున్న అధికారులు

తర్లుపాడు: చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ఐసీడీఎస్ సేవలు కొనసాగించాలనే లక్ష్యంతో మండలంలోని కలుజువ్వలపాడు, మేకలవారిపల్లి, కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి, ఓబాయపల్లి గ్రామాల్లో తాళాలు వేసిఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా సేవలు కొనసాగించారు. పౌష్టికాహారం పంపిణీ జరగకపోతే ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో కేంద్రాలను తెరిపించినట్లు ఎంపీడీవో నరసింహులు, సూపర్‌వైజర్ కృష్ణవేణి తెలిపారు.

వెలుగొండలో శ్రీవారికి పూజలు


కొనకనమిట్ల: అలంకరణలో శ్రీవారు

కొనకనమిట్ల: మార్గశిర మాసం శనివారం సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శ్రీవారిని దర్శించుకొని పునీతులయ్యారు. నమో వెంకటేశాయ నమోనమః అంటూ శ్రీవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

విద్యుత్ ఆదా చేయండి


ర్యాలీని ప్రారంభిస్తున్న ఈఈ నాగేశ్వరరావు

మార్కాపురం టౌన్: ప్రతి ఒక్కరూ విద్యుత్‌వినియోగాన్ని దుర్వినియోగం చేయకుండా ఆదా చేయాలని విద్యుత్ ఈఈ నాగేశ్వరరావు ప్రజలకు సూచించారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యుత్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండు, కోర్టు సెంటరు మీదుగా కంభం సెంటర్ వరకు ఉద్యోగులు ర్యాలీని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అవసరమైపోయిన తరువాత ఫ్యాన్లు, లైట్లు ఆపాలని, ఎల్ఈడీ బల్బులు ఉపయోగించాలని సూచించారు. సెలవు రోజుల్లో ఆఫీసుల్లో విద్యుత్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. డీఈ షియా నాయక్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- దర్శి సర్వసభ్య సమావేశానికి అధికారుల ఆలస్యంపై ఆగ్రహం
- నూరుశాతం పథకాల అమలు చేసిన దమ్మున్న నాయకుడు జగన్


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకోకుండా సమన్వయంతో పని చేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుధారాణి అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిసినా ఎవరూ సమయపాలన పాటించలేదని వెంకాయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు తమకు సమాచారం లేదనటం విస్మయానికి గురిచేసిందన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ఎంపీడీఓ హనుమంతరావును ఆమె నిలదీశారు. ఈ నెలలో తుఫాన్‌తో వరి, కంది, పొగాకు, పత్తి, మిరప పంటలు దెబ్బతిన్నాయని, కలెక్టర్‌కు ఆ మేరకు వినతిపత్రం కూడా ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు పంటనష్టం అంచనా వేసి వివరాలు అందజేయాలన్నారు. పంటనష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ప్రభుత్వం నుంచి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను రైతులకు వివరించాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో బాత్‌రూంలు కూడా అపరిశుభ్రంగా ఉండి విద్యార్థినులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. నాడు-నేడు కింద వాటిని అభివృద్ధి చేసి దేవాలయాల్లా చేశారని, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బాత్‌రూమ్‌లు, నీరు, వాటి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చింది జగనన్న ప్రభుత్వమన్నారు. అభివృద్ధి పథకాలు, నవరత్నాలను అమలుచేసిన దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమే అన్నారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ పరిమిది కేవలం రూ.5 లక్షల వరకు ఉండేదని, దానిని ఏకంగా రూ.25 లక్షలకు పెంచి కొత్తగా అందరికీ కార్డులు అందజేస్తున్నట్లు వెంకాయమ్మ తెలిపారు. అంతే కాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జనవరి నుంచి రెండో విడత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ సారి జరగబోయే సర్వసభ్య సమావేశానికి అధికారులు అందరూ సమయపాలన పాటించాలని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సూచించారు. అనంతరం సర్వశిక్ష అభియాన్‌లో పనిచేసే సిబ్బందికి మినిమం టైంస్కేలు అందేలా చూడాలని దివ్యాంగుల పాఠశాల ఐఆర్‌టీ సుబ్రహ్మణ్యం, మరికొందరు కలిసి ఆమెకు వినతిపత్రం అందజేశారు. వైస్ ఎంపీపీలు కొరివి మునలయ్య, సోము దుర్గారెడ్డి, అచ్చయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో రూ. 9 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేపీ రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, ఎస్.కె నూర్జహాన్ బేగం, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి. శ్రీనివాసులు, బండి అశోక్, కె. నరసింహారావు, ముల్లా జకీర్, కంకణాల రమేష్, రబ్బానీ, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసరావు, మల్లాపురం నరసింహులు, కె. సుబ్బారావు, జూపల్లి ఏడుకొండలు, దార్నాసి రామారావు పాల్గొన్నారు.

అవయవదాత రఘునాథరెడ్డికి ఘన నివాళి


దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెద్దదోర్నాల: తాను చనిపోతూ మరి కొందరి ప్రాణాలు కాపాడిన వైఎస్సార్ సీపీ మండల నాయకుడు కాసా రఘునాథరెడ్డి రెండో వర్ధంతి శనివారం మండల కేంద్రంలో నిరాడంబరంగా జరిగింది. 2021 డిసెంబర్ 13వ తేదీన నల్గొండ జిల్లా దేవరకొండ మండలం చింతపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రఘునాథరెడ్డి తీవ్రంగా గాయడ్డాడు. స్నేహితులు చికిత్స కోసం ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. చికిత్స పొందుతున్న రఘునాథరెడ్డికి బ్రెయిన్ డెడ్ అయింది. కుటుంబ సభ్యులు నిమ్స్ వైద్యశాలకు తరలించి 48 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచారు. అవయవదానానికి ఆయన కుటుంబ సభ్యులు అంగీకరించారు. నిమ్స్‌లో రఘునాథరెడ్డి భౌతిక కాయం నుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్, కళ్లు, చర్మం, కాలేయం తదితర ఆర్గాన్‌లను వైద్యులు సేకరించి మరికొంత మంది ప్రాణాలు కాపాడారు. ఈ నేపథ్యంలో శనివారం రఘునాథరెడ్డి రెండో వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో పలువురు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ భాస్కర్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు లాలూనాయక్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అమిరెడ్డి లక్ష్మీరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జయప్రకాష్ నాయుడు, అంజిరెడ్డితో పాటు రఘునాథరెడ్డి సోదరుడి కుమారుడు కాసా మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ధనుర్మాస మహోత్సవాలు


కొలువైన ఉన్న దేవతామూర్తులు

పుల్లలచెరువు: మండల కేంద్రంలోని రామాలయంలో, ఉమ్మడివరం గ్రామంలోని కోదండరామాలయంలో ఈ నెల 17 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి అనంతాచార్యులు తెలిపారు. ఈ మాసం మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. ధనుర్మాసమంతా విష్ణు పారాయణాలతో దేవాలయాలు మార్మోగుతాయి. మార్గ శిరం ఈ మాసంలోనే ధనుర్మాసం జరుగుతుంది. ధనుర్మాసంలో వేకువ జాము నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 23వ తేదీన మక్కోటి ఏకాదశ సందర్భంగా పుల్లలచెరువు రామాలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహిస్తామని ఆలయ పూజారి అనంతాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధనుర్మాస ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

బీసీలకు గుర్తింపు ఇచ్చిన సీఎం జగన్


ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు

మార్కాపురం: రాష్ట్రంలో బీసీలకు వివిధ పదవులు ఇచ్చి గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కమిటీల్లో చాతరాజుపల్లి శ్రీనివాసులుకు జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా పదవి లభించింది. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డికి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే కేపీని, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్‌ను సన్మానించారు. చాతరాజుపల్లి మోహన్, కౌన్సిలర్ కరీముల్లా ఉస్మాన్ పాల్గొన్నారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు


కొండారెడ్డి దంపతులతో మాజీ ఎమ్మెల్యేలు

పొదిలి: స్థానిక విశ్వనాథపురంలోని బ్యాంకు కాలనీలో, 1998 డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, న్యాయవాది దోర్నాల కొండారెడ్డి నూతనంగా గృహం నిర్మించారు. గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం జరిగింది. అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కొండారెడ్డి దంపతులను ఆశీర్వదించారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జి. శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, గునుపూడి భాస్కర్, డాక్టర్ స్వర్ణగీత, కాటూరి నారాయణరావు, ఎంఈఓలు శ్రీనివాసరెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుంటేనే మరణాలు


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరసింహారావు


వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఆర్టీఓ నాయక్, ఎంవీఐ మాధవరావు

బేస్తవారిపేట: రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించక పోవడంతోనే మరణాలు సంభవిస్తున్నాయని ఎస్ఐ నరసింహారావు అన్నారు. మండలంలోని పందిళ్లపల్లె టోల్‌ప్లాజా, బేస్తవారిపేట జంక్షన్‌లో వాహనదారులకు ఆయన శనివారం అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు దాటేటప్పుడు జాగ్రతలు పాటించాలని కోరారు. హైవేపై ఎటువంటి ప్రమాదాలు జరిగినా వెంటనే పోలీసులకు, 108కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీలకు ఎక్కించుకున్నా, మద్యం తాగి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

మార్కాపురం టౌన్: జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని మార్కాపురం రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ అమర్ నాయక్ సూచించారు. శనివారం పట్టణ శివార్లలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ మాధవరావుతో కలిసి వాహనాలను తనిఖీ చేసి పర్మిట్ లేకుండా, పరిమితికి మించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాల డ్రైవర్లను, హెల్మెట్, సీట్‌బెల్టు ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మార్కాపురం చుట్టూ ఉన్న జాతీయ రహదారులపై ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో, సెల్‌ఫోన్ మాట్లాడుతూ పక్కన నుంచి వస్తున్న వాహనాన్ని గమనించకుండా రోడ్డు క్రాస్ చేయడం, మద్యం సేవించి అతివేగంతో డ్రైవింగ్ చేయడం, పొగమంచు వలన యాక్సిడెంట్లు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. నిబంధనలు అతిక్రమించినవారిపై కేసు నమోదుచేస్తామని హెచ్చరించారు. హైస్పీడ్ ర్యాష్ డ్రైవింగ్ వద్దని తెలిపారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ పరిధి నారపురెడ్డిపల్లె శివార్లలో కోడి పందేల స్థావరంపై పోలీసులు శనివారం తెల్లవారుజామున దాడి చేశారు. ఎస్ఐ సైదుబాబు తమ సిబ్బందితో కోడి పందేల స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1,22,400 నగదు, రెండు పుంజులు, నాలుగు బైకులు, 6 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి సోమవారం దర్శి సబ్ కోర్టుకు హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని తూర్పు గంగవరం ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ శనివారం పంపిణీ చేశారు. జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఆదాం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం, వారి అభ్యున్నతి కోసం ఏటా బూచేపల్లి కుటుంబ సభ్యులు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్ఎం అరుణకుమారి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ టి.రాజశేఖరరెడ్డి, నాయకులు యోగిరెడ్డి, గుజ్జుల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవునికి శాంతి కల్యాణం


ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అలాగే రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయం మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలంకరణలో ఉభయదేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు.

211 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ బ్రహ్మానందరెడ్డి

బేస్తవారిపేట: మండలంలోని వంగపాడులో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. 211 మందికి వైద్య పరీక్షలు చేశారు. కంటి శస్త్రచికిత్సలు 36 మందికి, ఈఎన్‌టీ ఒకరు, ఆర్థో ఆపరేషన్‌లు నలుగురికి, సాధారణ శస్త్రచికిత్సలు నలుగురికి అవసరమవుతున్నట్లు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com